Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : P.O. Box : 2, Old Dairy Form (Po)
VISAKHAPATNAM-530 040
ANDHRA PRADESH, INDIA.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 14 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 మార్చి 1-15 | పేజీలు : 8 | ₹ : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




## ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును

*ప్రియులైన దేవుని పిల్లలకు!*

నేటి సమాజంలో "రక్షణ" అనుమాటకు పరిపరివిధాల అర్థాలు చెబుతారు. సృష్టిలో ఒక్కొక్కరు ఒక్కొక్క విధమైన రక్షణానుభవాలను గూర్చి మాట్లాడుతారు. రాజకీయ పార్టీలకు వారి నాయకుని యొక్క తెలివి తేటలు, పరిపాలనా విధానాలే రక్షణ అని నమ్ముతారు. ఇదెంత వరకూ నిజమని మనమాలోచిస్తే ఇప్పటికీ ఎన్నో రాజకీయపార్టీలు పుట్టినా అనేకం గుర్తింపు పొందనివిగా వున్నాయి. మరికొన్నయితే కాలగతిలో కనబడకుండా పోయినవి వున్నాయి. అందువలన నాయకులు పార్టీని రక్షింపలేని విధం అనేకసార్లు మనకు కనబడుతుంది. ధనం రక్షిస్తుందనుకుంటే ఒకప్పుడు బీదలు ధనవంతులగుట వారే తిరిగి తమ అంతస్తులను కోల్పోవుటను చూస్తున్నాం. కీర్తిని తమకు రక్షణగా భావించువారెందరో తరువాత తరాలలో తమ ప్రభావాన్ని కోల్పోవుటను చూస్తున్నాం. ఇలా మనం ఆలోచిస్తూపోతే ఈ జీవిత కాలంలోనే మనం సంపాదించుకున్నవేవి మనకు రక్షణగా, తోడుగా నిలువలేక పోతున్నాయి. ఈ జీవితం తరువాత మరో గొప్ప జీవితం మానవులకుందని చెబితే నమ్మేదెవరు? బైబిలును ప్రేమించి చదివి గ్రహించు క్రైస్తవులు తప్ప. ఈ లోకంలో మనకు రక్షణ అనుకునేవేవైనా కనీసం మన జీవనయాత్ర భూమిపై ముగిసేవరకైనా ఉంటాయని నమ్మకంతో జీవించగలమా? అలాంటి నమ్మకం మానవులకుండుట అసాధ్యం. ఎందుకనగా ఇప్పటి యాంత్రిక జీవన విధానంలో పరుగుతో కూడిన పోటీతత్వం పెరిగిందనుట అతిశయోక్తికాదు. అటువంటి విపత్కర పరిస్థితులలో జీవిస్తున్న మనకు ఆదరణ లభించునది ఆధ్యాత్మికత లోనే సుమా!

ఆధ్యాత్మిక తత్వం అలవర్చుకున్నవారు ఎక్కువున్న ప్రాంతాలు ఎంతో శాంతివంతంగా ఉండుటను చూస్తున్నాం. అటువంటి వారు పరిసర ప్రాంతీయులందరికీ ఆదర్శప్రాయులుగా ఉంటూ వారిని తగిన సమయమందు ఆధ్యాత్మికతలోనికి నడిపించుటకు ఇష్టపడ్తారు. మానవ జీవితాలలో కలిగే అనేక సంఘర్షణలకు సంతృప్తికరంగా సమాధానాలను ఇచ్చి శాంతిపథం వైపు నడిపేది ఆధ్యాత్మికతా ధోరణనే విషయం ఆస్తికులకు తెలిసిందే. ఆధ్యాత్మికతలో క్రైస్తవం ఎంతో భిన్నంగా కనబడుతుందనేది మనకు తెలిసిందే

మిగతా వచ్చే సంచికలో...

## బిడ్డలకు బైబిలునిస్తే బ్రతుకును దేవుడిస్తారు




విశాఖలో
### పున:ప్రారంభమైన క్రైస్ట్ చర్చ్
8లో...



విజయనగరంలో
### కల్వరి టెంపుల్...
8లో...

### ఆస్తులు కూర్చుటెందుకు?!
(చాకిరేవు)
5 లో...



### నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్త్రవ్యం
(మూడవ భాగం)
4 లో...



విజయనగరం దత్తిరాజేరు మండల
### పాస్టర్స్ ఫెలోషిప్
7లో...



### సువార్త దండయాత్రల్లో శివ లాజరస్ !
2లో...

**N**orth **E**ast **W**est **S**outh

## జలవిలయంలో జపాన్



'సునామి' పేరు వింటేనే భయం. భూకంపంతోడైతే చెప్పనక్కర్లేదు. జపాన్ ఆ విలయం ఎలా ఉంటుందో ప్రపంచానికి చూపింది. ప్రకృతి వైపరీత్యాలకు తోడు 'అణు' భయం. ఇది స్వయంకృతమా? అవునంటున్నారు మేథావులు! అణు రియాక్టర్ల ప్రేలుళ్లతో జపాన్‌తో బాటు చుట్టుపక్కల దేశాలే కాదు యావత్ ప్రపంచం నివ్వెరబోయింది. అణుధార్మికత ఎలాంటి ముప్పు తెస్తుందోనన్న సంశయాలే అన్ని దేశాలకు ఉంది. భవిష్యత్ ఎలా ఉంటుందోనన్న గుబులే జపనీయుల్లో అధికంగా ఉందంటున్నారు ప్రత్యక్షసాక్షులు. ప్రపంచదేశాలు జపాన్‌ను ఆదుకొనుటకు వెంటనే స్పందించాయి. ఆ స్పందనే జపనీయులకు ఓ ఆదరణ. వారికోసమే కాదు గాని ఇటువంటి విపత్తులు మరి రాకుండేట్లు మనం దేవుని ప్రార్థించాల్సిన అవసరత ఎంతైనా ఉంది.

## సరైన గుర్తింపు పత్రాలు లేకున్నా 'ఆధార్ కార్డులు'

ఆధార్ (విశిష్ఠ గుర్తింపు సంఖ్య) కార్డులు ఇకపై సరైన గుర్తింపు పత్రాలు లేనివారుకూడా పొందేందుకు వెసులుబాటుంది. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయితీ కార్యదర్శులు, మున్సిపాల్టీల్లో బిల్లు కలెక్టర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, జువెనిల్ హోమ్‌ల సుపరింటెండెంట్, వార్డర్లు, సంస్థల కార్యనిర్వాహక కార్యదర్శులను గుర్తింపు పత్రాలు లేనివారి తరపున పరిచయకర్తలుగా వ్యవహరించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

## సెజ్‌ల్లో నిర్మాణల్లేవ్! ఇక ఉద్యోగాలెక్కడ?



రాష్ట్రప్రభుత్వం ఎపిఐఐసి ద్వారా పారిశ్రామిక అభివృద్ధికై అనేక జిల్లాల్లో వేల ఎకరాలు కేటాయించింది. ఇది చంద్రబాబు హయాం నుంచి జరిగింది. వైయస్ కాస్త ముందుకు వేగంగా తీసుకెళ్లారు. కానీ అనేక చోట్ల అవి నిరుపయోగంగా ఉన్నాయి. కొన్ని చోట్ల పరిశ్రమలు వస్తాయో రావో కూడా తెలీదు. అవి పొందిన వారే కాదు కనీసం ప్రభుత్వం కూడా చెప్పలేని పరిస్థితి. అందువల్ల సెజ్‌ల పేరిట స్థలాలు పొంది నిరుపయోగంగా ఉంచిన వారిపై కిరణ్‌కుమార్ రెడ్డి కొరడా ఝులిపించనున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలా పొందిన సంస్థల్లో కొన్ని క్రైస్తవ సంస్థలూ ఉన్నాయని క్రైస్తవుల్లోనే చర్చలు జరుగుతున్నాయి. ఏదేమైనా స్థలాలు పొందిన వారు వాటిని ఉపయోగంలోకి తేవాలి లేదా ప్రభుత్వానికైనా తిరిగి ఇచ్చేయ్యాలన్న వాదనలు బలంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి ఆ పనిలో యమ బిజీగా ఉన్నట్లు వినికిడి ముఖ్యమంత్రి కిరణ్ ఈ విషయంలో ఏం చేయనున్నారో చూడాల్సిందే!

**టూకీగా :** పీహెచ్‌డీ ప్రవేశాలను రద్దుచేయాలని ద్రవిడవర్సిటీని ప్రభుత్వం కోరింది. నిర్వహణ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని విద్యాశాఖ రిజిస్ట్రార్‌కు లేఖ పంపింది.

**వరుణ్‌గాంధీ వివాహం:** మేనకాగాంధీ కుమారుడు వరుణ్‌గాంధీకి వివాహమైంది. వధువు కోల్‌కతాకు చెందిన డిజైనర్ యామినీరాయ్ చౌధరి. వరుణ్‌గాంధీ సంజయ్‌గాంధీ కుమారుడు, ఇందిరాగాంధీ మనమడు.

తెలంగాణపై రాత్రికి రాత్రే తేల్చలేమని చిదంబరం అన్నారు. మరి ప్రకటన రాత్రికి రాత్రే చేశాడుకదా? అన్నది తెలంగాణవాదుల వాదన.

**ఈ-మెయిల్ 'లాటరీ' భారిన పడకండి**

మీకు వేల డాలర్లు వచ్చాయని వస్తున్న ఈ-మెయిల్‌లను నమ్మి మోసపోకండి. ఈ మధ్యకాలంలో ఇటువంటి మోసాలెక్కువైయ్యాయి. సెల్‌ఫోన్లకు వచ్చే లాటరీ ఎస్సెమ్మెస్‌లు భోగస్‌వే.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము

జీవితం నూతనపరచే
క్రీస్తు దీవెన పండుగలు
DON'T MISS IT!
సుబ్బలక్ష్మీ కళ్యాణమండపము
పాస్ పోర్ట్ ఆఫీస్, శ్రీ కన్య థియేటర్ ఎదురుగా
రైల్వే న్యూకోలనీ బస్ స్టాప్, వైజాగ్ - 16
అందరూ ఆహ్వానితులే



రివైవల్ సెంటర్
ఆదివారం ఆరాధనలు
ఉ॥6:00గం॥లకు
ఉ॥8:00గం॥లకు
ఉ॥10:00గం॥లకు
ENGLISH WORSHIP
సా॥5:00 గం॥లకు
Dr. P.J. Stephen Paul
వివరములకు: 9393117979

# సువార్త దండయాత్రల్లో శివ!

విశాఖలో యాసిడ్ శివగా పేరొంది హత్యకేసులోంచి బైటకొచ్చిన ఓ ఖైదీ.. నేడు పాస్టరు శివలాజరస్‌గా జీవిస్తున్నారు. విశాఖ హెచ్‌బీ కాలనీలో 'సీయోను మందిరం' పేరిట చర్చి నిర్వహిస్తున్నారు. సేవాపరిచర్యల్లో భాగంగా సువార్త దండయాత్రలు చేస్తుంటారు శివ లాజరస్. అందుకు సంబంధించినవే ఈ చిత్రాలు. విజయనగరం దరి గిరిజన గ్రామం 'సంబర' లోను, విశాఖజిల్లా హుకుం పేటలోను ఈయన జరిపిన సువార్త దండయాత్రలో సహకారమందించు విశ్వాసులతోబాటు సంఘపెద్దలైన ఎం.ఆర్.ప్రసాద్ బాబు సబ్ కలెక్టరు పాడేరు, కె.సలోమి ఆంధ్రాయూనివర్సిటీ ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం.



తదితరులున్నారు. సువార్త దండయాత్రకు అందరినీ బస్సుపై తీసుకెళ్లి నిర్విరామంగా గ్రామాలు కలయతిరుగుతూ సువార్త ప్రకటిస్తూ ఆయా ప్రాంతాల్లో కొందరి అక్కరలు కూడా తీరుస్తుంటామని పాస్టర్ శివలాజరస్ చెప్పారు. పెద్దలు సంఘస్థులు ఈ విషయంలో తనకెంతో సహకారులుగా ఉంటారని చెప్పారు.




**STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT 'CHRISTAVANAADU' FORTNIGHTLY TELUGU NEWS PAPER**

**FORM - IV**

**(See Rule 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Visakhapatnam |
| Periodicity of its Publication | : | Fortnightly |
| Printer's Name | : | Y. Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | Ramya Residency, Flat No.2 Arilova, Old Dairyform (Po). Visakhapatnam -530 040 |
| Publisher's Name | : | Y. Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | Ramya Residency, Flat No.2 Arilova, Old Dairyform (Po). Visakhapatnam -530 040 |
| Editors' Name | : | Y. Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | Ramya Residency, Flat No.2 Arilova, Old Dairyform (Po). Visakhapatnam -530 040 |

I, **Y. Kanaka Raju,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**March 2011** Sd/- **Y. kanaka Raju**

***లోకోక్తి:*** **వ్యభిచారులంటే డబ్బుకి అమ్ముడుపోయే ఆడవారే కాదు. భక్తికి చెందిన బాహ్యచిహ్నాలని ధరించి, భక్తులుగా చాటుకుంటూ, భక్తిలేనివారు కూడా.**

**ఎల్‌కెజీ, యుకెజీల్లోనే మగ్గిపోతున్న క్రైస్తవులు క్రీస్తు శిష్యులు కాలేరు - బ్రదర్ పి.యస్.సింగ్ , అడ్వకేట్ (భీమిలి)**

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్



SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES
SANITARY WARE
#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

**క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు**

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!


| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్
Sahithi Jewellers
BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001
Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 5 సంచిక : 14 1-15 మార్చి, 2011

★ ★ ★

# సేవకు అవసరం

## పనివాడు 'తన' జీతమునకు పాత్రుడు

రకరకాలుగా దేవుని ఆరాధించువారు అధికమైపోతున్నారు. ఎవరి ఇష్టప్రకారం వారు ఆరాధించుట బహుగా విస్తరించింది. దీనికి అడ్డుకట్ట ఎప్పుడైనా ఎక్కడైనా వేయాల్సిందే. అది 'క్రైస్తవనాడు' మొదట్నుంచీ చేపట్టింది. ఇప్పటికే ఎందరో గద్దించబడి మార్పు చెందారని తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా మాకు అనేకులు గత ఐదేండ్లగా తెలుపుతూనే ఉన్నారు. అది 'క్రైస్తవనాడు'కు దేవుడిచ్చిన ఆధిక్యత.. మహిమ! అందుకు 'దేవునికి స్తోత్రము'.

పనివారంటే యజమాని ఇష్టప్రకారం సేవ చేయాలి. అది వ్యాపారమైనా ఇంకేదైనా పనివారు వారిష్టప్రకారం పనులు చేస్తే యజమాని ఆ పని వానిని తొలగించుట ఖాయం. ఇది లోకనీతి. లోకనీతే ఇలా ఉంటే, మరి పరలోకనీతి ఇంకెలా ఉంటుందో ఓసారి ఆలోచించండి. కాబట్టి దేవుని సేవ చేస్తున్నామన్న వారూ దేవుని ఇష్టప్రకారమే చేయాలి. దేవుని ఇష్టం ఎలా తెలుస్తుంది...ఎక్కడ తెలుస్తుంది? దేవుని చిత్తం బైబిల్లో సంపూర్ణం. అందును బట్టియే సేవ చేయాలి. యజమాని ఇష్టం నెరవేర్చుటకు బైబిలు ఎరుగుట సేవకు అవసరం. దేవుని ఎరిగేందుకు బైబిలును చదివి గ్రహించాలి. ప్రశ్నలు, సందేహాలుంటే అవి చెప్పగలవారి యొద్దకే వెళ్ళాలి. వారు చెప్పినవి బైబిలుకు అనుకూలామా కాదాయని కూడా బైబిల్లో సరిచూడాలి. ఏ జవాబుకు బైబిల్లో మరో వచనం ఎదురు రాకూడదు. అప్పుడే ఆ జవాబు నిజమని నమ్మాలి. అలా...అలా బైబిలును ఎరుగుతుంటే దేవుని చిత్తమేంటో మీకూ అవగాహన అవుతుంది. దాన్ని మాత్రమే మన జీవితాల్లో ఆచరణలో పెట్టాలి. అపుడే దేవుని సేవను ఆయన చిత్త ప్రకారం చేయగలం. అపుడే మనం చేసే సేవ దేవుని సేవగా మహిమ పొందుతుంది. అందుకు కారకుడు దేవుడే. మనం బైబిలును బట్టి మాత్రమే చేసే సేవ దేవునిది. అందువల్ల ఆయనే తన కుమారునివలే మనల్ని కూడా వెంట వెంటనే మహిమ పరుస్తారు. తద్వారా మనం చేస్తున్న ఆయన సేవను విస్తరిస్తూ బలపరుస్తారన్నది సత్యదూరం కాదు.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

# బిడ్డలకు బైబిలునిస్తే బ్రతుకును దేవుడిస్తారు



- వై.ఎల్. రవిరాజు

**★ 'నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటినిగూర్చి మాటలాడవలెను'.**

*ప్రియపాఠకులకు......*

నేటి సమాజంలో అనేకులు తమ పిల్లలను సక్రమంగా పెంచుతున్నామని అనుకుంటుంటారు. లోకంలో ఘనంగా ఉండాలని వారి పిల్లలను పెంచుతున్నారే గాని దేనిని అనుసరిస్తే పిల్లలు ఘనులవుతారో వారు ఎరుగకపోవడం ఒకింత ఆశ్చర్యమే. ప్రతి ఒక్కరు లోకంలో ఘనులవలేరు. ఒకరు ఒక విషయంలో ఘనంగా ఉంటే వారిని తలదన్నేవారు మరొకరు వస్తున్నారు. వచ్చినవారు గొప్పవారా? అని ఆలోచిస్తే వారినీ తలదన్నే వారు ఇంకొకరు వస్తుంటారు. ఇలా చూసుకుంటూపోతే లోకంలో ఒకరిని మించి మరొకరు పుడుతూనే ఉంటారు. అయినా సరే వారి ఘనత భూమి మీద కొంతకాలానికి మరిచిపోవుట సహజం. అందువలన దానిని ఘనతగా భావించుట సమంజసం కాదు. ఘనత అనేదినిత్యమైనదైయుండాలి.ఎవరూ మరువనిదైయుండాలి. ఇవి పిల్లలకు ఉండాలంటే కేవలం దేవునిలోనే సాధ్యం. దీనికి యేసుక్రీస్తువారే మనకు ప్రత్యక్ష ఉదాహరణగా లోకానికి సాక్షిగా ఉన్నారనుట అతిశయోక్తి కాదు. ఆయన తల్లిదండ్రులు ఆయన్ను దేవునిలో పెంచుట ద్వారా ఆయన దేవుని మార్గంలో నడచుట వలన దేవుడే ఆయనను శకపురుషునిగా చేసారన్నది మన నమ్మకం. అది మనకెంతో ఆదరణను కల్గిస్తూ సంతోషింపజేస్తుంది. ఆయన పుట్టి ఇప్పటికి 2011 సంవత్సరాలు గడిచాయి. ఇప్పటికైనా, మరెప్పటికైనా ఆయనను తలదన్నే వారు వుండరన్నది జగద్విదితం. ఘనతంటే అలా ఉండాలి. అది దేవుడు మాత్రమే ఇవ్వగలిగే ఘనత. ఎప్పటికి మరువలేనిది మరెప్పటికి తిరగరానిది. బైబిల్లో చూస్తే........ దేవుని కోసం బ్రతికిన వారందరూ ఘనత పొందినవారే. వారి పేర్లు వాడకుండా మనం బైబిల్‌ను బోధించలేమని మనకు తెలుసు. పిల్లలను దేవునిలో పెంచితే దేవునిలోనూ, లోకంలోనూ ఘనులుగా పెరుగుతారు. దేవుని కోసం బ్రతికిన వారికి ఆయన ఇచ్చిన ఘనతను మరెవ్వరూ ఇవ్వలేరు. ఎవరూ దానిని అధిగమించలేరు. ఎందుకంటే ఆయన ఇచ్చే మహిమ ఘనతలు వేరెవ్వరూ ఇవ్వలేరన్నది ఇప్పటికే మీరు చదివిన దానిని బట్టి గ్రహించి ఉంటారని నా నమ్మిక. పిల్లలను పెంచే విషయంలో యధార్థత ఉండాలి. ఏదో ఆశించి పెంచితే కడకు అది నాశనానికే దారి తీస్తుంది గాని దేవుని చెంతకు కాదు. తల్లిదండ్రులు 'లోకంలో' పెరిగితే కూమారులు కూడా 'లోకంలోనే' పెరుగుతారన్నది బైబిలు చెప్పిన మాట.

తండ్రియేమి చేయుట చూచునో కుమారుడు అదే చేయునన్నది బైబిలు వాక్యం.

పిల్లలు దేవునిలో పెరగాలంటే తల్లిదండ్రుల్లో ముందుగా 'దేవుని ప్రేమ' 'వాక్యం' ఉండాలి.. నిండాలి. వారలా ఉంటే వారి పిల్లలను కూడా దేవునిలో పెంచగలరు. అలా పెంచినప్పుడే దేవుడు ఎవరి కుటుంబానికైనా ఘనత మహిమలను కలుగజేస్తారు. ఆలోచించండి! ఆచరించండి!! అట్టివారే దేవుని ఘనత మహిమ ప్రభావములు యుగయుగములు ఉండునుగాక!! అన్న బైబిలు వాక్యాన్ని పలుకుట సమంజసం. ఏమంటారు?

**చేసింది చేసినట్లు... చేయంది చేయనట్లు... చెబుతుంది 'క్రైస్తవనాడు'. అందెట్టి పక్షపాతమూ లేదు. తరతమ బేధాలు అసలే లేవు. లోక ఐశ్వర్యాల కోసం కాదు మా ఆరాటం! క్రీస్తు ఐశ్వర్యం కోసమే మా పోరాటం!! పొందిన క్రీస్తు ఐశ్వర్యాన్ని అనేకులకు చేరివేయుటకే మా ఆరాటం!!! తద్వారానే 'క్రైస్తవనాడు'కు ఆశీర్వాదమన్నది బాగుగా ఎరిగినవారం. అందుకు సహకరిస్తున్న మీకూ మా వందనం.**

గమనిక: జనవరి ప్రత్యేక సంచిక, కేలండర్ల వలన మరియు కార్యాలయం మార్పు వలన ఫిబ్రవరి రెండవ పేపరు మీకందించలేకపోయాం. పాఠకులు గమనించి ఎప్పటివలే సహకరిస్తారని ఆశిస్తున్నాం... మే నెల నుంచి ప్రతి నెల 10 మరియు 25వ తేదీల్లోపలే క్రైస్తవనాడు రెండు పేపర్లు పాఠకుల చేతుల్లో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాం. దేవుని దయతోబాటు మీ ప్రార్థనా సహకారాలు మాకు మరింత అవసరం. ప్రార్థనలతో సహకరిస్తారు కదూ...! -ఎడిటర్

**జీవితంలో సమాధానమే లేకుంటే ఎంత ధనమున్నా ఏం లాభం? - బ్రదర్ వైకెయార్**

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C
Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్, డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

సం॥ చందా ₹ 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు సంప్రదించండి. మీరలా చేయుట వల్ల మోసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

ఫోన్స్: 9490266640, 9346960601.

**ధనవంతులందరు ఆశీర్వదింపబడినవారు కారు! కాని దేవునిచే ఆశీర్వదింపబడిన వారందరూ ధనవంతులే!**
**దేవుడిచ్చిన ధనం వల్ల సమాధానముంటుంది - బ్రదర్ రత్నకుమార్ (గుంటూరు)**

## బైబిల్ క్విజ్

### జంటలను జతపరచండి!

₹ 500/- పొందండి!! (ఒక్కొక్కరికి ₹ 250/- చొప్పున ఇద్దరికి)

| స్త్రీలు | | పురుషులు | | | |
|---|---|---|---|---|---|
| | 7.హన్నా | | | 7. ఎల్కానా | (............) |
| 1.హవ్వ | 8.యెజెబెలు | 1. యరొబాము | (............) | 8. అకులా | (............) |
| 2.శారా | 9.వష్తి | 2. ఇస్సాకు | (............) | 9. బోయజు | (............) |
| 3.రిబ్కా | 10. మరియ | 3. ఆదాము | (1.ఆది.3:20.) | 10. జెకర్యా | (............) |
| 4.రాహేలు | 11.ఎలీసబెతు | 4. యోసేపు | (............) | 11. యాకోబు | (............) |
| 5.యాకెబెదు | 12.సప్పీరా | 5. అబ్రాము | (............) | 12. అహష్వేరోషు | (............) |
| 6.రూతు | 13.ప్రిస్కిల్ల | 6. అననీయ | (............) | 13. అబ్రహాము | (............) |

పురుషునికి ఎదురుగానున్న బ్రాకెట్లో స్త్రీ ప్రక్కనున్న నెంబరు మరియు బైబిల్లో అందుకు సంబంధించిన రిఫరెన్సు వేసి పంపించండి. ఉదాహరణగా ఆదాము దగ్గర బ్రాకెట్లో జవాబును ఇచ్చాము, గమనించండి. మిగతావి మీరు వేసి పంపించండి.

ఈ క్విజ్ పంపినవారు : బ్రదర్ **ఎస్.ఆర్.తిరుగుళ్ల** (చీపురుపల్లి విజయనగరం)

(పాఠకుల్లో ఎవరైనా ఇటువంటి క్విజ్‌లను పంపొచ్చు)

**గమనిక : జవాబులు మార్చి 31లోపున చేరాలి.**

**జవాబులు పంపవల్సిన చిరునామా : క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం. 2, విశాఖపట్నం - 530 040.**




**మార్చి 01**

➤ క్రీ.శ. 1969 లో భారతీయ రైల్వేలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టాయి. మొదటి రైలు డిల్లీ, కోల్‌కతాల మధ్య మొదలైంది.

**మార్చి 03**

క్రీ.శ. 1839లో తొలితరం భారతీయ వ్యాపారవేత్త జెంపెడ్‌జీ సుసర్‌వాన్‌జీ టాటా జన్మించారు.

క్రీ.శ. 1847లో టెలిఫోన్‌ను కనుగొన్న అలెగ్జాండర్ గ్రహంబెల్ జన్మించాడు.

క్రీ.శ. 1923లో టైమ్ వారపత్రిక తొలి సంచిక న్యూయార్క్ నుండి వెలువడింది.

**మార్చి 04**

క్రీ.శ. 1961లో భారత మొదటి విమాన వాహక నౌక ఐ.ఎన్.ఎస్. విక్రాంత్ పని మొదలుపెట్టింది

**మార్చి 05**

క్రీ.శ. 1953లో రష్యా నేత జోసెఫ్ స్టాలిన్ మరణినించాడు.

క్రీ.శ. 1931లో గాంధీ ఇర్విన్ ఒప్పందం కుదిరింది.

**మార్చి 09**

క్రీ.శ. 1934లో మహాత్మగాంధీ మొదటిసారిగా హైదరాబాదులో పర్యటించాడు. హైదరాబాద్‌లో జరిగిన వుమెన్స్ మీటింగ్, సికింద్రాబాద్‌లో పబ్లిక్ మీటింగ్‌లో గాంధీ ప్రసంగించారు.

**మార్చి 10**

క్రీ.శ. 1867లో టెలిఫోన్‌ను కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రహంబెల్ దానిని మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలోని వాట్సన్‌తో మాట్లాడాడు.

**మార్చి 11**

క్రీ.శ. 1955లో ఫెన్సిలిన్‌ను కనిపెట్టిన శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ మరణించాడు

బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు
తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

ప్రధాన కార్యాలయము
క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## అంశం : మతమనే ముసుగులో మగ్గుతున్న క్రైస్తవ్యము

(మూడవ భాగం)



పాస్టర్ కె. సుందర్ రాజు

యూదులు సత్యము కోసము సమస్తము కోల్పోయారు. వీరు దేవుని సన్నిధిని అనుభవించి హత సాక్షులైనారు. వారు మనకు మాదిరి కాదా? వారికున్న విశ్వాసము మనమెందుకు కలిగి వుండకూడదు? మనము మతమునూ, దైవ మార్గమునూ, ఒకటి చేసి నడుచుకోవడము సత్యమెట్లవుతుంది? ఇందుకు పరిష్కారమార్గమేమని ఆలోచించారా? పోనీ తెలుసుకోవాలని ప్రయత్నించారా? 60 సంవత్సరాల నుండి ఎవరిని అడిగినా మాకు తెలియదనే చెప్తున్నారు. ఈ మతమనే ముసుగు ఎలాగొచ్చిందో మీరిప్పటికైనా గ్రహించియుంటారని నమ్ముతున్నాను. అయితే ఒక చిన్న ప్రయత్నము చేయ ఇష్టపడితే ఇకనైనా మీరు మేలు పొందుతారు. ఇతరులకూ మేలు చేసిన వారవుతారు. ఇక న్యాపరమైన విషయాలపై దృష్టి సారించండి. వివేకము కలిగి ముందుకు నడవండి. మీతో క్రీస్తునామమున మేము నడుస్తాము. ఆలస్యమైనా సత్యమేవ జయతే. మనముందు గొప్ప విజయముంది. కళ్ళు తెరవండి. క్రీస్తు నామమున ఆయన రాజ్యవ్యాప్తి కొరకు ఒక నిర్ధిష్ట ప్రయాణము చేయండి. మతమనే ముసుగులో నుండి ఎలా బయటకు రావాలో ఏ విధముగా జయము పొందాలో లేఖనాల ద్వారానూ, న్యాయశాస్త్రము ద్వారానూ తెలుసుకొందాం. దేవుని వాక్యము చెప్తుంది. అపవాదిని ఎదిరించండి. వాడు మీ వద్ద నుండి పారిపోవును. ఆ అపవాది ప్రభుత్వ రూపంలో వచ్చి 60 సంవత్సరాలుగా అష్టకష్టాల పాలు చేసింది. మనల్ని నష్టాల వూబిలోకి నెట్టేసింది. ఆ వూబి నుండి నీవూ నేను పైకి లేవాలి. ప్రభువు నామమున అపవాదిని ఎదిరించాలి. అదే సమయంలో దేవునికి మనము లోబడాలని గ్రహించండి. ఎదిరించడము అంటే గడ్డి బొమ్మలు తగలబెట్టడము, బూతు మాటలాడడము కాదు. భక్తితో మీరు భోజనము చేసినా పానము చేసినా దేవునికి మహిమ రావాలని దేవుడు కోరుతున్నాడు. అంటే మనము చేసే పరిచర్యలో దేవునికి మహిమ రావాలని దేవుడు కోరుతున్నాడు. అంటే మనము చేసే పరిచర్యలో దేవునికి మహిమ రావాలి గదా. మీరు చేయు కార్యములన్ని ప్రేమతో చేయండి. 1 కొరింథి 16:14 మనదేశమునకు వచ్చిన ఆ మాతృమూర్తి మదర్ థెరిస్సాను ఎవరు కాదనగలరు. ఆమె సేవలను ఎవరు ఆపగలిగారు. ఆమె ప్రభువు వారిని తన సేవా పరిచర్య ద్వారా ఎంతగానో మహిమ పరిచింది. తెలియని వారెవ్వరు! అలా ఎందరున్నారు? ఆ దినాన ఆ తల్లికి ఎన్నో ఆటంకాలు ఎదురైనాయి. కానీ ఎక్కడ వెనుదిరగలేదు. స్త్రీ పురుషులను బేధము లేకుండా అందరికీ మాదిరిగా ఆ తల్లి జీవితాన్ని కనపరిచింది. అలాగే మనదేశంలో నిజక్రైస్తవులు ఎందరున్నారు. అని మనము ప్రశ్నించుకోవాలి.. పరిశోధించబడాలి. ప్రభువు కోసమే మనలను మనము ప్రతిష్టించుకోవాలి. మంచి కార్యాలు చేసే మనస్సు కావాలి. అందుకు 3 విషయములు మనము కలిగి యుండాలి.

1. సత్యమునకు వేరుగా ఏమి చేయకూడదు లేఖనాధారంగా పనిచేయాలి.
2. చట్టప్రకారమే పనిచేయాలి చట్టం తెలియకుండా ఏ పని చేయరాదు.
3. ధైర్యముగా అపవాది క్రియలను ఎదిరించుటకు దేవుని వద్ద వివేచనా జ్ఞానం పొందుకోవాలి. ప్రార్థనతో ప్రతికార్యమును ప్రారంభించాలి. ఈ నాయకత్వానికి శరీర సంబంధాలు పనికిరావని మీరు గుర్తించాలి.

భారత రాజ్యాంగములో మతపరమైన నిధులు, ఎన్నో రాయితీలు, ఉన్నప్పటికీ ఒక్క క్రైస్తవ భక్త జనాంగమునకు మాత్రమే నేటికీ సంపూర్తిగా వర్తించలేదని, అటు క్రైస్తవ మతపరంగా గానీ, ఇటు హిందూ మతపరంగా గానీ ఎలాంటి నిధులు రాయితీలు నేటికీ ఈ భక్తజనాంగమునకు అందకుండా పోవడము ఎంత విషాదకరమో మీరు గ్రహించాలి. మతమనే ముసుగులో ఈ రాయితీలు నిధులు నిలిచిపోయాయి. ఏ పందికొక్కులు తిన్నాయో, ఏ కుక్కల పాలైనాయో ఎవరికి తెలుసు? ఈ గర్భవేదన మీలో ఎందరు కలిగియున్నారు. మతపరంగా తీసుకొని ఆలోచిస్తే రాజ్యాంగములోని 25:1 ఆర్టికల్ ప్రకారం స్వేచ్ఛను ఉల్లంగించినట్లేనని మనం గ్రహించగలము. మన భారతదేశము మొదటి రాష్ట్రపతియైన డా. బాబు రాజేంద్రప్రసాద్ గౌరవసభ్యులు ఆనాడు చెప్పినట్లు క్రైస్తవ మతమును అవలంభించిన వారికి ఇక మీదట మతపరమైన రాయితీలు వర్తిస్తాయి. గాని క్రైస్తవులుగా కులపరమైన రాయితీలు వర్తించవు అన్నారు. ఇక్కడ మనము రెండు ప్రశ్నలు తెలుసుకుందాం. న్యాయాన్ని గూర్చి మీరు జాగ్రత్తగా ఆలోచించాలి.

1. కులపరమైనవి వర్తించవన్నారు. కనుక అక్కడే యస్.సి. కులస్తులు, బి.సి.సిలుగా మార్చివేయబడ్డారు. కానీ అక్కడ ఏ కులస్తుల దృవీకరణ పత్రము మారలేదు. ఇక్కడే మన పోరాటము ఆరంభించాలి అని బి.సి.సి. క్రైస్తవులు గుర్తించాలి.

2. మత పరమైనవి వర్తిస్తాయి అన్నారు. అలా తీసుకున్నా 62 సంవత్సరాలుగా అనగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి క్రైస్తవ భక్తులకు ఏ నిధులు ఏలాంటి రాయితీలు పంచి ఇచ్చినారు? నాటి నుంచి నేటి వరకు కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో గాని, రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో గాని ఈ 62 సంవత్సరములు క్రైస్తవ భక్తులకు కులపరంగానూ, మతపరంగానూ ఇచ్చింది ఎంత? మీరు గమనించవలసిన ప్రాముఖ్యమైన విషయములు. కనుక ఇప్పుడు మనమేం చేయాలి?

1. గ్రామీణ స్థాయి నుండి ప్రారంభించి దేశవ్యాప్తంగా ఒక నిర్ధిష్ట పోరాట పటిమను ప్రదర్శించాలి.
2. క్రైస్తవ భక్తులు ఐక్యత కలిగి ఒక వేదికగా మారాలి. ఏక భావం, ఏక హృదయంతో ముందుకు సాగాలి.
3. 62 సంవత్సరాలుగా క్రైస్తవ భక్త జనమునకు కలిగిన నష్టమును లెక్కలు కట్టాలి.

(నాల్గవ భాగం వచ్చే సంచికలో..)



చాకిరేవు

-ఎడిటర్



# ఆస్తులు కూర్చుటెందుకు?!

## ★ మోసపోకుడి దేవుడు వెక్కిరించబడడు.

ప్రభువునందు ప్రియులకు!

క్రైస్తవలోకంలో ఎందరో ఒకనాటి తమస్థాయి హీనమని నేడెంతో ఘనమని ప్రకటించుకొనుట చూస్తుంటాం. మంచిదే, దేవునికే మహిమ. అటువంటి వారు ఆ మహిమను దేవునికెన్నాళ్ళు ఉంచుతున్నారు? ఆలోచించాలి. ఒకనాటి వీరి ప్రయాసను చూసిన ప్రభువు వీరినినమ్మి వీరిని అంతటివారిగా చేసుండొచ్చు? తన పరిచర్య 'ఎంతో సక్రమంగా' జరిగిస్తారని నమ్మిన దేవుని పరిచర్యలో వీరు చేయునదంతా 'అక్రమమే'! ఈ విషయం వీరి జీవన విధానం చూస్తే ఎవరికైనా ఇట్టే అర్థమైపోతుందన్న చర్చలే విశ్వాసుల్లో అనేక చోట్ల వినగలం, చూడగలం. వీరి బ్రతుకుల్లో తెల్లవారితే చాలు ఆస్తుల లెక్కలే. క్రీస్తు మాటలు ఆచరణలు వీరి జీవితాల్లో మచ్చుకైనా కన్పడవు. అవెప్పుడో మరిచిపోయినట్లే కన్పడతారు. వీరి చెంతకు ఎవరైనా కాపరి, విశ్వాసి, సువార్తకుడు లేక ప్రభువు పరిచర్యను చేయువారు వెళ్తే వీరినోటంట అనర్గళంగా ప్రభువును గూర్చిన మాటలే వస్తాయి. లేఖనాలెన్నో వల్లెవేస్తారు. వారితో మాత్రమే ప్రభువును గూర్చి తెగ చెప్తుంటారు. ఒకనాటి దినాల్లో వీరెంతో ప్రయాసతో తిరిగిన ఊళ్ళు వీరికేమాత్రం గుర్తురావు. ఆరోజులే వేరండి! అంటారేగాని ధనం కల్గిన తర్వాత రోజులెలా మార్తాయో వీరిని చూసి గ్రహించవచ్చు. మారేవి రోజులు కావు. రోజులెప్పుడు ఒకలానే ఉంటాయి. దేవుడు చేసిన నియమాన్ని అవిదాటవు. వాటికా స్వాతంత్ర్యత లేదు. స్వాతంత్ర్యమున్న మనుష్యుల్లోనే మార్పు. మన పాపాల్ని బట్టియే దేవచిత్త ప్రకారం ప్రకృతిలో మార్పని బైబిలు ఖండితంగా చెప్తుంది. ధనం లేని దినాల్లో దేవుడెల్లప్పుడు గుర్తుంటారు. సేవసేవంటూ ఊర్లన్నీ తిరుగుతూ బ్రతుకును గడుపుతారు. దేవుడు తగుమాత్రం సహాయం ఎవరిద్వారానైనా చేస్తే ఇక వారి వెంటే పడి ప్రభువును ప్రక్కన పడేసే వారెందరో. నేడు విదేశీ, స్వదేశీ దానాలు పొంది ధనవంతులుగా చలామణి అవుతున్న వారిలో అత్యధిక శాతం వారు ఈ కోవలోకే వస్తారనుటలో సందేహంలేదు. విదేశీయులైనా, స్వదేశీయులైనా వారిచ్చింది పరిచర్యకు. పరిచర్యలో మొదట దేవుని కోసం తర్వాతే మన కోసం అన్న ఆలోచన అందరూ కలిగుండాలి. అనగా మొదటంతా దేవునికోసం ఖర్చుచేయాలి. దేవుని పని మనం చేస్తే మన పని దేవుడు చేస్తాడు. అదే విశ్వాసమంటే. ధనమొచ్చిన తర్వాత ఎందరో సేవకుల్ని ఆ ధనమే పాలిస్తుంది. దేవుడు వారి క్రియల్లో కనబడరు. ఇన్‌వెస్ట్‌మెంట్లు అనేక రూపాన వీరి జీవితాల్లో కన్పడుతుంటాయి. అనేక విలాస వస్తువులు వీరిండ్లలో ఉంటాయి. కొన్ని అవసరం లేకున్ననూ మెహర్బానీకి కొంటారు. కొందరి ఇండ్లు, ఇండ్లు స్థలాలకైతే లెక్కేతెలియదు. మరికొందరైతే ఊళ్ళకు ఊళ్ళే కొనేయాలను కుంటుంటారు. తద్వారా తమ ఆధిక్యత కనబర్చవచ్చునని వీరి ఉద్దేశమేమో! అవన్నీ కొనడం తప్పని చెప్పట్లేదు కానీ ఎలా వచ్చిన సొమ్ముతో అవి కొంటున్నారు? ఆలోచించాలి. బైబిల్లో ఎక్కడైనా క్రీస్తు ఆస్తులు కూర్చమన్నారా? ఆత్మలు కూర్చమనే కదా మనకి చెప్పారు. మరెందుకు క్రీస్తు పేరున అప్పనంగా వచ్చిన సొమ్ముతో ఆస్తులు కొనుట. వాటివలన క్రీస్తుకేం లాభం, వీరికి వీరికుటుంబాలకే లాభం. దేవుడు అనుమతించక పోతే వీరెంత కూర్చిననూ వీరు వీరి కుటుంబాల వారు వాటిని అనుభవించగలరా? ఆలోచించండి. మరెందుకు అనవుసరంగా వృధా ప్రయాస. ఏమీ లేనినాడు సహాయం చేసిన దేవుడు కడవరకు సహకరించరా? కుటుంబాన్ని కాపాడరా?అన్న సందేహాలు క్రైస్తవులకు ఉండ తగునా? సందేహమున్నవారే ఆస్తులు కూర్చుకుంటారు. అవే వారిని, వారి కుటుంబస్తులను కాపాడతాయని భ్రమపడతారు. అట్టి వారు చేయు సేవ ఆస్తులు కూర్చుటయే. వారికున్నది దేవునియందు అవిశ్వాసమే! ఏమీలేనినాడున్న విశ్వాసం అన్నీ కలిగిననాడు లేకపోవుట కడుశోచనీయం. సొంత సొమ్ముతో వ్యాపారాలు, ఉద్యోగాలు చేసి ఆస్తులు కూర్చుకుంటే ఎవరికి తప్పనిపించదు. సేవాపరిచర్యలకొరకు దేవుని వలన ఇవ్వబడిన దానం ఆస్తులుగా మార్పు చెందుట దేవుని మోసగించుటయే. దేవుని మోసగించుట మనుష్యులకు సాధ్యంకాదు. అయినాసరే అట్టివారు కొన్నాళ్ల వైభోగాలను అనుభవించుట దేవుడెందుకు చూస్తూ ఊరకున్నారు? అన్న అనుమానం మీకొస్తే అది దేవుని ఉచిత కృప, ధీర్ఘశాంతము మాత్రమే!శాశ్వత శాంతము కాదని గ్రహించాలి. ఎందుకంటే అట్టి వారు మారాలని ఎవరైనా హెచ్చరించినా లేక బుద్ధిచెప్పినా వారు మారొచ్చని మాత్రమే దేవుడు దీర్ఘశాంతము వహిస్తారని గ్రహించాలి. ఇది లేఖనసత్యం. గద్దించువారిని దేవుడు లేపి వారిని గద్దించినా ఆ గద్దింపును వారు పెడ చెవిన పెడితే జరిగే దారుణాలు అంతింతని చెప్పలేం. దేవునికి దీర్ఘశాంత ముంటుందని వ్రాయబడిందేగాని శాశ్వతశాంత ముంటుందని వ్రాయబడలేదని గ్రహించాలి. ఇతరులు చేసిన సహాయంతో ధనవంతులుగా చలామని అవుతున్న వారి జీవితాల్లో 'దేవుని శాంతం' ఎప్పట్నుండి మొదలైందో ఎవరికెరుక? ఆ శాంతము నుండి దీర్ఘశాంతము ముగిసే కాలం రాకమునుపే అట్టివారు మారుట మంచిదని ఎరుగుట వారికి శ్రేయస్కరం. ఏమీలేని రోజుల్నుండి నేటివరకూ ఏ లోటూలేకుండా చూసే దేవుడే మన జీవిత కడమట్టుకు చూడగల సమర్థులని చెప్పిన లేఖనాలను విశ్వసించి ఆచరణలో పెట్టాలి. మన మట్టుకే కాదు గాని మన కుటుంబస్థుల వల్ల ఆయన సేవాపరిచర్యలు జరిగేంత కాలం ఆయన కాచికాపాడ గల సమర్థులని గ్రహించుట అత్యావశ్యం. ప్రియులారా! క్రీస్తును నమ్మిన తర్వాత మన బ్రతుకుల్లో అనేక శ్రమలు రాక తప్పదు. తగు సహాయం దయ చేస్తూ విడుదలనిచ్చే దేవున్నే మనం కలిగున్నాం. కాబట్టి <u>మన బ్రతుకుకాలంలో మన పిల్లలకు బైబిలును నేర్పుతుంటే... దేవుడే వారికి ఓ మంచి బ్రతుకును తన చిత్తానుసారం ఇస్తాడనుటలో సందేహం వలదు.</u> దేవునికి అప్పగించుకొన్న ప్రతి కుటుంబం క్రమక్రమంగా ఈ లోకంలో కూడా ఆశీర్వదించబడుట తథ్యం. ఇది లేఖన సత్యం.

*మన జీవితాల్లో అట్టి ఆశీర్వాదాలు మెండుగా పొందా లంటే మనల్ని నమ్మి దేవుడు అప్పగించిన తన పనిని ఎటువంటి మోసాలకు తావు లేకుండా చేయాలి. మోసగించుటకు ప్రయత్నించి కుటుంబంలో కష్టాలు, నష్టాలతో అల్లకల్లోలం మీయంతట మీరే సృష్టించుకోకండి. <u>కుటుంబ సాక్ష్యం పోగొట్టుకోకండి.</u> దేవుని ఎవరూ మోసగించలేరు జాగ్రత్త సుమా!*

**<u>లోకోక్తి :</u>రాజ్యం వెలుపల నివసించేవారు ంతువులన్నా లేదా భగవంతుడన్నా అయ్యుండాలి. - అరిస్టాటిల్**

చదవండి! లేఖనాల్లో బలపడండి!! అందరికీ తెలియజేయండి!!!

## 'యేసుక్రీస్తు ఫోటో' ఉండొచ్చా? ఉండకూడదా?

వాక్యము దేవుడు అని ఘంటాపథంగా చెబుతున్న 'క్రైస్తవనాడు' పేపర్లో యేసుక్రీస్తు ఫోటో ఎందుకు వేస్తున్నారు? ఈ ప్రశ్న ఎస్ఎమ్మెస్‌గానూ మాకొచ్చింది. ఇదే అనుమానం ఏనాటినుంచో అనేక క్రైస్తవుల్లోనూ నానుతుంది. అది కూడా మా దృష్టికి ఎప్పుడో వచ్చింది. తగిన సమయమందు వివరించాలని మేం భావించాం. ఆ సమయం ఆసన్నమైంది. ఈ విషయంలో ఉన్న సందేహాలను పటాపంచలు గావిస్తూ వైకెయార్ వివరణ లేఖనానుసారంగా.... త్వరలో!

- సంఘాల్లో స్త్రీలు మౌనంగా ఉండాల్సిందేనా?
- వాయిద్యాలు వాయించరాదా?
- క్రీస్తు సంఘం తప్ప అన్ని సంఘాలు నరకానికి పోవాల్సిందేనా?
- పాస్టర్లు ప్రార్థిస్తేనే రోగాలు నయం అవుతాయా?
- లైవ్ ప్రోగ్రాంల ద్వారా విశ్వాసులకు ఒరిగేదేంటి?
- తదితర అనేక ప్రశ్నలపై లేఖనానుసార జవాబులు త్వరలో..

మే నెల నుంచి..
మీ చందాలను చెల్లించండి.
చందాదారులకు మాత్రమే
క్రైస్తవనాడు పేపరు
పంపబడుతుందని
గమనించండి!

# క్రైస్తవనాడు పాఠకులకో విన్నపం!

'క్రైస్తవనాడు' పేపరు దేవుని దయ మనుష్యుల దయవల్ల రాష్ట్రాలు దాటింది. వెబ్‌సైట్ గల తొలి క్రైస్తవ పేపరుగా గుర్తింపు పొందింది. అత్యధిక విషయాల్లో క్రైస్తవనాడు 'తల'గానే ఉంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. కేవలం ఉనికి కోసం ఏదోనడుపుతున్నాము అన్న చందాన క్రైస్తవనాడు నడవట్లేదు. తొలి నుంచి ఎనిమిది పేజీలతో వెలువడుతుంది. నెలకు రెండుసార్లు విడుదలై ఇప్పటికే లక్షలాది పాఠకులకు పరిచయమైంది. సమయాభావం వల్ల ఒక్కోసారి నెలలో రెండు పేపర్లను కలిపి 16 పేజీలుగా ఇస్తున్నాం. పేజీల వారిగా పాఠకులకు ఎటువంటి కొదువాలేదు. అది కేవలం క్రైస్తవనాడుకే చెల్లిందన్న పాఠకుల అభిప్రాయాలే మాకు మరోబలం. కేలండర్లను గత ఏడాది ఈ యేడాది ఉచితంగా అందించింది క్రైస్తవనాడు. క్రైస్తవనాడు దేవుని జ్ఞానపు లోతులను గురించి అలవోకగా వివరిస్తుంది. అందుక్కారణం దేవుని సహవాసమే! కుటుంబం యావత్తూ లోకంలో కష్టపడుతూ దేవునిలో ఇష్టపడుతూ సేవ చేస్తుంటాం. వచ్చిందేదైనా క్రైస్తవనాడు పేపరుకు, దేవుని పరిచర్యల్లో గల అనేక వాటికి ఖర్చు పెడుతుంటాం. ఈ విషయంలో ఎవరైనా... ఎప్పుడైనా 'వచ్చి చూడుడి' అనగల సత్తా ఉన్న కుటుంబమే మాదని ఇప్పటికే ఎందరోనన్నెరిగిన వారు సాక్ష్యమిస్తుంటారు. కొన్ని మునుపటి క్రైస్తవనాడుల్లో ప్రచురించాం కూడా! కుటుంబ సాక్ష్యమంటే ఏంటో, అదెంత బలమో బాగుగా ఎరిగిన వారము. మమ్మల్ని మేము ప్రతిదినం దేవునిలో అనగా వాక్యములో దేవుని దయతో పెంపొరజేసుకుంటున్నాం. యేసు వద్ద అనుదినం నేర్చుకొంటున్నాం. మేము నేర్చుకొన్నదే క్రైస్తవనాడు ద్వారా మీ అందరికీ చేరవేస్తున్నాం. తద్వారా మీ అందరి దయ పొందగలుగుతున్నాం. మా కోరిక ఒకటే! అదేదనగా బ్రతికినంత కాలం క్రైస్తవనాడు ద్వారా మొదటి పేజీలో యేసుక్రీస్తుని వర్ణించుట, లోపలి పేజీల్లో సహోదరులకు దేవుని జ్ఞానాన్ని వివరించుట. వాటితోబాటు చదివేవారికి మేలుకలిగేట్లు...పురిగొల్పబడి ముందుకు సాగేట్లు... గద్దించబడి మార్పు చెందేట్లు చేయసామర్ధ్యం గల దేవుని చిత్తాన్ని బయల్పరచే రచనలుండేట్లు చూచుకొనుట. వాటిని మేము మరింత బలంగా దేవునికి మహిమగా చేసేట్లు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నా! క్రైస్తవనాడు పేపరు 'దేవునిసేవలో' మరింతగా మున్ముందుకెళ్లాలని యేసుక్రీస్తు నామములో దేవుని వేడుతున్నప్పుడల్లా సహకరిస్తున్న మీ అందరి గురించి కూడా మా కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నామని మీకు తెలియజేయుటకు సంతోషిస్తున్న....

*క్రీస్తునందు మీ సహోదరుడు.. వై. కనకరాజు*

**ధనాన్ని నీవు పాలిస్తే దేవుని సంబంధివి. ధనమే నిన్ను పాలిస్తే దుష్టుని సంబంధివి. నీవే సంబంధివో ఇప్పుడే చేప్పగలవా? ఎప్పటికీ చెప్పలేవా? - బ్రదర్ వైకెయార్**

# బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

-వైకెయార్

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

**బైబిల్ బాగోతం పుస్తకంలో కోనా వీరబ్రహ్మం (కృష్ణాజిల్లా) లేవనెత్తిన ప్రశ్నలు**

1. భార్యను విడనాడితే ఆమె వ్యభిచారిణి అవుతుందట! బైబిలు దృష్టిలో స్త్రీలంటే ఎంత చిన్నచూపో గమనించండి. (మత్తయి 5:32)

2. విడువబడిన దానిని చేసికొనువాడు కూడా వ్యభిచారి క్రిందే లెక్క, విడువబడిన దానిని చేసికొనువాడు వ్యభిచరించుచున్నాడు (మత్తయి 5:32, 19:9)

3. భర్త మరణిస్తే భార్య విధవరాలుగా ఉంటేనే ధన్యురాలు - పౌలు (1కొరింథీ 7 : 39,40)

'క్రైస్తవంలో స్త్రీల స్థితి' అంటూ ఆయన లేవనెత్తిన ప్రశ్నల్లో కొన్ని పైన మీరు చదివారు. మీరు జవాబివ్వదలిస్తే వెంటనే క్రైస్తవనాడు కార్యాలయానికి ఏప్రిల్ 10 లోపు పంపండి. దేవుని వాక్య యధార్థత ఎంతో చూపుటలో భాగస్థులవాలని ఆహ్వానిస్తున్నాం... బ్రదర్. వైకెయార్

**యేసుని గూర్చి లేవనెత్తిన ప్రశ్నల్లో కొన్ని:**

1. **యేసు పాపులను రక్షించడు, శిక్షించును** (మత్తయి 1 : 21 మరియు 3 : 12)

(మత్తయి 1 : 21 లో రక్షించువాడని, 3 : 12 లో శిక్షిస్తాడని వ్రాయబడింది)

2. **యేసు పిరికిపంద** ( మత్తయి 4 : 12-16)

(బాప్తిస్మమిచ్చు యోహానుని చెరలోవేశారని తెలిసికొని వేరేదారి గుండా పారిపోయాడు)

3. **యేసుకు భూతదయ లేదు. ఆయనకు ప్రాణులన్నింటి యెడ సమదృష్టి లేదు.**

(మత్తయి 8 : 28 - 32) (పందుల మంద నీళ్లలో పడి చచ్చెను).

4. **యేసు పచ్చి స్వార్థపరుడు** (మత్తయి 10 : 39)

(మత్తయి 4 : 6 లో సాతాను దూకమంటే తన ప్రాణాన్ని రక్షించుకొనేందుకు దూకక తప్పించుకున్నాడు. 10 : 39 లో తనకోసం మాత్రం పిచ్చిభక్తుల్ని చావమంటున్నాడు.)

MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)
(A Theological Institute of Vision Natives)
*Affiliated to Senate of Serampore College (SSC)*





Master's College of Theology (MCT), offers Theological Education under the ministry of *Vision Natives*. MCT trains nationals as Godly and Dynamic leaders to serve their nation. Medium of instruction is English. Courses begin in the third week of June every year. Dedicated men and women above 18 years may apply. Filled in applications are to reach by 15th May.

COURSES OFFERED

| | | | |
|---|---|---|---|
| Bachelor of Divinity (B.D.) | Serampore Degree | 4 Years | Degree Passed from any Recognised University |
| Bachelor of Divinity (B. D) | Serampore Degree | 5 Years | XII / Inter Passed (OR) Equivalent |
| Certificate of Theology (C.TH) | College Diploma | 2 Years | X Passed |
| Pre-Theology | College Certificate | 1 Year | X Passed |

For Application & Prospectus send Rs. 100/- M.O. or Demand Draft in favour of:

Master's College of Theology
Plot No 5-7, Kommadi Road, Madhurawada, Visakhapatnam-530 041, Andhra Pradesh, South India
Phone No : 0891- 2739803 & 2526342 ; E-mail : mctvizag@sify.com




లోకజ్ఞాన హోరులోదైవ జ్ఞాన స్వర మాధుర్యం కంఠ శోషగానే మిగిలి పోతుంది. కేవలం రొట్టె వలన మాత్రమే బ్రతకాలనుకునే మానవులకు జీవాహారమైన దేవుని మాటలు కిట్టడం లేదు. కూటికోసం కోటి విద్యలను నేర్చిన మానవుడు, ఆత్మకు ఆహారమయిన వాక్యమును మాత్రం పట్టించుకొనుట లేదు..... నా అంధకార జీవితాన్ని వెలిగించిన ఆ దివ్య వాక్కుతో మరికొందరిని వెలిగించాలనే ప్రయత్నమే ఈ చిన్న పుస్తకమైన 'జ్ఞానఘోష'.

ఈ పుస్తకంలో కొన్ని అంశాలు క్రైస్తవనాడు పాఠకులు వచ్చే సంచిక నుంచి చదవగలరు. -ఎడిటర్

**Rakshana Tours & Travel Agencya**
Regd. by the Govt. of A.P., Regd. No. 1196/2010

"Pray for the peace of JERUSALEM : May they prosper who love you" Psalm 122 : 6

**BIBLICAL STUDY TOUR & PILGRIMAGE**

ISRAEL I EGYPT I PALSES INE I JORDAN
1 2, 10, 9 days - 7 Times in a Year

Visiting more than 165 Major Historical, Archaeological and Biblical Holy Places from Genesis to Revelation following the route of Exodus and the foot steps of our Lord JESUS CHRIST

Inclusive of Air Tickets, VISA, Border Taxes, Transfers, 5*, 4* & 3* Hotel Accommodation, AC Coaches, Buffet Breakfast, Lunch, Dinner, Entry Fee t all the paid sites, Boat Ride in Sea of Galilee, Peter's Fish Lunch, Nile Cruise Dinner, Tips to Driv rs and Guides, Porterages (No Hidden Cost)

GETHSEMANE · SOLOMON'S TEMPLE MT. MORIA · ST. PETER'S BASILICA (TOMB) · GOLGOTHA · EGYPTIAN PYRAMIDS · ST. PAUL'S BASILICA

**FOOT STEPS OF ST. PAUL**
SYRIA | TURKEY | GREECE | PATHOS | RHODES GRETE | SATORINI | ROME | VATICAN

Once in Year // 17 Days
Visiting all the important Places of 4 Missionary Journeys of St. Paul mentioned in the Acts of the Apostles & The Seven Churches of Book of Revelation

All tours organized by
INTERNATIONAL INSTITUTE OF BIBLICAL THEOLOGY, Chennai
With The World Renowned Evangelist and the Bible Scholar REV. DR. SHOWRY BABU KONA
(Israell Govt. Ministry of Tourism's Goodwill Ambassador)

* Baptisms will be given at River Jordan
* Certificate will be issued by the Ministry of Tourism, Israel
* No Arab Muslim Tour Guides with us
* No Duplicate Places will be shown
* For Church Groups special packages are available

రక్షణ టూర్స్ & ట్రావెల్ ఏజెన్సీ
48-8-20/7, మొదటి అంతస్తు, శ్రీ శాంతా కాంప్లెక్స్,
8వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం - 530016

RAkshana Tours & Travel Agency
# 48-8-20/7, 1st Floor, Sri Santa Complex,
8th Lane, Dwarakanagar, Visakhapatnam-530016

Cell : 9949284604, Land No : 0891-3058055,3058033 E-mail : rakshnagroup2011@gmail.com

**యేసు మన కోసం పరలోకం నుంచి దిగివచ్చాడేగాని, సిలువనుంచి మాత్రం దిగలేదని మరువకండి - రెవ.జి.పీటర్ సామ్యూల్ (హైదరాబాద్)**

**ధనం పెరిగిపోతుంటే దేవునితో గడిపే సమయం తగ్గిపోతుంది. మీ జీవితము ఇలా ఉందా? లేకుంటేనే మంచిది - బ్రదర్ వైకెయార్**

# పాస్టర్స్ ఫెలోషిప్



చెరుకువల్లి, విజయనగరం : గతనెల 23న విజయనగరం దత్తిరాజేరు మండలం పాస్టర్స్ ఫెలోషిప్ జరిగింది. విశాఖలోనున్న బ్రదర్. వై. రామ్మోహనరావు హాజరై వాక్యమందించారు. జిల్లాల వారీగా ఫెలోషిప్‌లను బలపరుస్తూ కాపర్లకు తగు సహకారమందించాలన్నది తన ఉద్దేశ్యమని ఆయన చెప్పారు. మొదటిగా ఉత్తరాంధ్ర, తూ.గో.,ప.గో. జిల్లాలను ఎంచుకున్నానన్నారు. రాబోవు రోజుల్లో తన పరిచర్య మరింత ముమ్మరంగా చేయాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



## విజయనగరం జిల్లా జామి మండలంలో

# పాస్టర్స్ ఫెలోషిప్

జామి మండలం జట్టేడ వలసలో పాస్టర్స్ ఫెలోషిప్ జరిగింది. సుమారు 45 మంది పాస్టర్లు హాజరయ్యారు. పరిసర ప్రాంత గ్రామాల నుండి పాస్టర్లు హాజరై వారి వారి గ్రామాల్లో జరుగుతున్న పరిచర్య లను గూర్చి చర్చించారు. తదుపరి క్రీస్తుప్రేమ (ద్విమాసపత్రిక) ఎడిటర్. బ్రదర్ పాల్‌మాథ్యూ ఆదిరాజు వాక్యం అందించారు. ఈయన విశాఖ సింహాచలంలో సేవ చేస్తున్నారు. వాక్యం వివరిస్తూ నెహెమ్యా చేసిన దేవుని కార్యాలను గూర్చి, నెహెమ్యా అగుపరచిన యథార్థతను గూర్చి చెప్పారు.

ఈ సమావేశానికి ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ బి. పేతురు అధ్యక్షత వహించారు. పాస్టర్ ఆనందకుమార్ వందన సమర్పణతో నాటి కార్యక్రమం ముగిసింది.


## వెలుగు ప్రకాశిని

ఆధ్యాత్మిక ద్విమాసపత్రిక కావలసినవారు సంప్రదించండి.

**వివాహములు జరిగించుటకు, వివాహములలో రిజిస్ట్రారు కొరకును**

సంప్రదించవలసిన చిరునామా.....

పాస్టర్. డి.జె.ఫ్రాంక్లిన్, ఎడిటర్. వెలుగు ప్రకాశిని, అలమండ (ఆర్.ఎస్), జామి మండలం, విజయనగరం జిల్లా. ఫోన్ నెం. 9573414701.


**కష్టపడి నాయకుడైన వాడు పడిపోడు. రాత్రికి రాత్రే నాయకునిగా చలామణి అయ్యేవాడు పడిపోకతప్పదు - 'సంఘమిత్ర' ఆర్.ఎస్.జాన్ (విజయనగరం)**

**యేసయ్య రక్తంలో కడుగబడ్డ వారికి కులం లేదు, మతం లేదు, సాంప్రదాయం లేదు - పాస్టర్ పాల్ రాజ్ (గుంటూరు)**

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**


❖ చిరుతపులి పరుగు ప్రారంభించిన మూడు సెకన్లలోనే 120కి.మీ. (గంటకు) వేగాన్ని అందుకోగలదు.

❖ చింపాంజీలు అద్దంలో చూసి తమను పోల్చుకోగలవు. కానీ కోతులకు ఈ జ్ఞానం లేదు.


❖ మన శరీరంలో ఏలికపాములు 10 నుంచి 20 అడుగుల పొడవు పెరగగలవు.

❖ ఈఫిల్ టవర్ ఎత్తు 984 అడుగులు.

❖ అమెరికా, యూరప్‌లో నాణేల అంచుల వెంబడి కూడా వివరాలు రాసి ఉంటాయి.



❖ ప్రపంచం మొత్తంమీద 22 శాతం మంది మధ్యాహ్నభోజనం చేయరు.




❖ బైబిల్ మొత్తం మీద ఏడుగురు ఆత్మహత్యలు చేసుకున్నట్టు ఉంది.

❖ ఒకటి పక్కన వంద సున్నాలు పెడితే వచ్చే సంఖ్య గుగోల్

❖ (googol). దీని ఆధారంగానే ప్రముఖ సెర్చ్‌ంజిన్ 'గూగోల్' (googol)కు పేరుపెట్టారు.

❖ క్రీ.పూ.400 సంవత్సరంలో స్పార్టా(గ్రీకు) నగరంలో 25 వేల మంది పౌరులుండగా, వారివద్ద ఉన్న బానిసల సంఖ్య 5 లక్షలు.

❖ పశ్చిమచైనాలో టీలో చక్కెరకు బదులు ఉప్పును వాడతారు.

❖ రైట్ సోదరులు మొదటిసారిగా ప్రయాణించిన విమానం పేరు 'బర్డ్ ఆఫ్ ప్రే'.



❖ ఏదైనా వస్తువు భూమ్యాకర్షణకు లోనుకాకుండా అంతరిక్షంలోకి వెళ్లాలంటే సెకనుకు 11.2 కి.మీ. వేగం అవసరం.

❖ ఫ్రాన్స్‌లో చనిపోయిన వారిని పెళ్లి చేసుకున్నా దానికి చట్టబద్ధత ఉంటుంది.

❖ చర్మం కూడా ఒక అవయవమే.



❖ అమెరికాలో క్రిస్మస్, శాంతాక్లాజ్ అనే ఊళ్ళున్నాయి. ఎక్కడెక్కడ నుంచో వచ్చి ఏటా 10 లక్షలమంది ఇక్కడ నుంచి తమ బంధుమిత్రులకు క్రిస్మస్ గ్రీటింగ్‌కార్డులు పంపుతారు. కార్డులపై ఆ ఊళ్ల పేర్ల (క్రిస్మస్, శాంతాక్లాజ్) పోస్టల్ ముద్ర ఉండటమే దీని ప్రత్యేకత.



❖ ఏ ఇద్దరి వేలిముద్రలు ఒకేలా ఉండనట్లే ఏ రెండు సాలీళ్లు ఒకేలా గూడు కట్టవు.

❖ ఈజిప్టులోని గ్రేట్ పిరమిడ్ బరువు 66,48,000 టన్నులు ఉంటుందని అంచనా.

❖ దగ్గేటపుడు మన నోట్లోంచి గాలి గంటకు 60 మైళ్ల వేగంతో బయటకు వస్తుంది.

❖ 1967 వరకు అమెరికాలో శ్వేతజాతీయులు, నల్లజాతీయుల మధ్య జరిగే వివాహాలకు చట్టబద్ధత ఉండేదికాదు.

❖ 18 ఏళ్లపుడు బ్రిటన్ రాణి రెండో ఎలిజబెత్ సైన్యంలో మెకానిక్‌గా చేశారు.

❖ రష్యాలోని వింటర్ ప్యాలెస్ అండ్ హెర్మిటేజ్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్ట్ గ్యాలరీ. అందులో ఉన్న 30 లక్షల చిత్రాలను చూడాలంటే దాదాపు 24 కి.మీ. నడవాల్సిందే.




ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | కళ్ళు, చెవులు, హృదయం

మానవుడిని దేవుడు తన ప్రతిరూపంలో సృష్టించాడు, ఊపిరి పోసాడు. దైవాజ్ఞకు లోబడి ప్రపంచాన్ని ఏలుకోమని స్వతంత్రం ఇచ్చాడు. కాని, జరిగిందేమిటి? మానవుడు ఆ స్వతంత్రాన్ని దుర్వినియోగం చేసుకున్నాడు.

తన సృష్టిని గురించి విలపిస్తూ ఆయన ఆవేదనతో అన్న మాటలు:

'వారు కళ్ళతో చూసి, చెవులతో విని, హృదయాలతో అర్థం చేసుకొని నావైపు మళ్ళితే, నేను వాళ్ళను రక్షిస్తాను. కానీవాళ్ళ హృదయాలు మొద్దుబారిపోయాయి. వాళ్ళకు మంచి వినిపించదు. కళ్ళు కనిపించవు' ఇవి యేసుప్రభువు పాపుల గురించి అన్నమాటలు. బైబిలు రెండు భాగాలు. పాత నిభంధనలో యెషయా అనే ప్రవక్త చెప్పిన మాటలను క్రొత్తనిబంధన అనే రెండవభాగంలో యేసుప్రభువు ఉటంకించాడు. ఈ రెండవ భాగం యేసుక్రీస్తు పుట్టకతో ప్రారంభమవుతుంది ఆయన జీవితచరిత్ర, ఆయనపై వచ్చిన విమర్శలు, ఆయన మరణం, పునరుత్థానం, ఆరోహణం వరకూ వుంటాయి. ఆ తరువాత ఆయన శిష్యులు, ఆయనను నమ్మి వెంబడించినవారు, సత్యాసత్యాలను వివరించిన తీరు ఇందులో పొందుపరచబడ్డాయి. మరణం తరువాత మానవుడి స్వర్గ, నరకాల ప్రసక్తి వుంది. చివరిగా ఈ భూగోళం ఏమవుతుందో, ఇందులో తెలియజేయబడింది. 564 పేజీలు, చదివి తెలుసుకోవాలంటే మాకు వ్రాయండి. ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

— ఇదీ అడ్రసు —
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## పున:ప్రారంభమైన క్రైస్ట్ చర్చ్



రెవ. డా. ఎం.ఎ.పాల్



రెవ. డా. ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో నడిపింపబడుతున్న క్రైస్ట్ చర్చ్ పున:ప్రారంభమైంది. గతంలో ఇక్కడే చర్చి నడిపింపబడేది. తదుపరి కాలంలో స్థలాభావం వలన విశాఖ రైల్వేస్టేషన్ రోడ్‌లో గల ప్రాంగణంలోకి మార్చారు. ఇప్పుడు తిరిగి పాత చర్చినే పైన మరో రెండు అంతస్తులు నిర్మించారు. అందరికి అనుకూలంగా ఉండేట్లు నిర్మాణం సాగిందని విశ్వాసులు సంతోషిస్తున్నారు. మార్చి 15న రెవ.డా. ఎం.ఎ. పాల్ శ్రీమతి పద్మావతి పాల్ పుట్టినరోజు. ఆమె పుట్టిన రోజున చర్చి ప్రారంభించాలని ఆయన కుమారులతోబాటు విశ్వాసులు సంతోషించారని తెలుస్తోంది. గతేడాదే శ్రీమతి పద్మావతి పాల్ మరణించినట్లు క్రైస్తవనాడు పాఠకులకు విధితమే. ప్రస్తుతం చర్చి నిర్మాణం పూర్తి కానందున ఆరాధన ఇక్కడ జరుగుటలేదు. త్వరలో ఆరాధన జరిపేందుకు పనులు ముమ్మరం చేస్తారని విశ్వాసులు అంటున్నారు.



## శుభాకాంక్షలు

**7-3-2011 న పుట్టినరోజు జరుపుకున్న**

**చి॥ జయదేవ్‌కు**

**శుభాకాంక్షలు**

తలిదండ్రులు : చిన్న ఆచారి, అనురాధ
విశాఖపట్నం

చి॥ జయదేవ్ దేవునిలో బలంగా ఎదగాలని ఆశిస్తోంది... క్రైస్తవనాడు




## కల్వరి టెంపుల్ పాస్టర్స్ ఫెలోషిప్



కాపర్లతో తన అభిప్రాయాన్ని పంచుకుంటున్న 'సంఘమిత్ర' ఆర్.ఎస్.జాన్

*మార్చి 5 & 15, విజయనగరం :* బ్రదర్ పి. సతీష్ కుమార్ ముఖ్య ప్రసంగీకులు విజయనగరంలో ఈ నెల 15,16,17 తేదీల్లో కల్వరి మహోత్సవములు జరిపారు. అందుకు ముందుగా 5వ తేదీన పాస్టర్స్ ఫెలోషిప్ జరిపించారు. ఈ ఫెలోషిప్‌లో ప్రసంగించేందుకు బ్రదర్ పి. సతీష్ కుమార్ టీమ్‌లోని జయపాల్ వచ్చారు. కాపర్లకు ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. ఈ ఫెలోషిప్ 'సంఘమిత్ర' ఆర్.ఎస్. జాన్ అన్ని విధాల సహకరించారు. మీటింగులకు వాహనాలను ఏర్పాటు చేయమని కాపర్లు కోరితే కల్వరి నుంచి వచ్చిన జాన్‌పాల్ ఇప్పటివరకు మేమెక్కడా అలాంటి ఏర్పాట్లు ఎవరికీ చేయలేదని చెప్పారు. వాక్యం కోసం మీరే అన్ని ఏర్పాటు చేసుకొని రావాలని చెప్పారు. కల్వరి మహోత్సవములో బ్రదర్ పి. సతీష్ కుమార్ ప్రసంగం మొదలయ్యే సమయం రాత్రి 9:30 దాటుట ఇకపైనైనా వారు ఆలోచించాలని విశ్వాసులు అంటున్నారు.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Near Balaji Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20